# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 08-11-2025 | పేజీలు : 7




## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 150 సంవత్సరాల వందేమాతరం గీతం ఆలాపన

2లో




# స్పెషల్ పాలన ఇంకెన్నాళ్లు..?

- కుంటుపడుతున్న గ్రామ పాలన..?
- స్పెషల్ అధికారుల సమన్వయ లోపమా..?
- బాధ్యత వాయించని సెక్రెటరీ లా..?
- పారిశుధ్య లోపం ప్రజల ప్రాణాలకు శాపం..?

6లో



5లో

## 40 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

# డ్రైవర్ల మత్తు పై కొరడా



7లో

: ఎస్పీ రాజేష్ చంద్ర

- చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు




## దేశాభివృద్ధిలో ప్రతి పౌరుని దేశభక్తి
# ప్రధాన భూమిక పోషిస్తుంది

* **రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి**

నిజామాబాద్ రూరల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి) : డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ట్స్ కాలేజీలోఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా ఈ వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దేశాభివృద్ధిలోప్రతి పౌరుని దేశభక్తి ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.ఈ సామూహిక గీతాలాపనకార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ రాంబాబు గోపిశెట్టి, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ కే లావణ్య, ప్రొఫెసర్ ఎల్లోసా, డాక్టర్ స్వప్న డాక్టర్ కిరణ్మయి తదితర టీచింగ్ నాన్ టీచింగ్సిబ్బందితోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
## 150 సంవత్సరాల వందేమాతరం గీతం ఆలపన





నిజామాబాద్ రూరల్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి) :నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో శుక్రవారం 150 సంవత్సరాల వందేమాతరంగీతం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్భారతమాత ఫోటోకు పూలమాలలు వేసిన అనంతరం, పోలీస్ కమిషనర్మాట్లాడుతూ.. ఈ పదం మన ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి జ్వాల రగిలించే శక్తిని కలిగి ఉంది. బంకించంద్ర చట్టోపాధ్యాయ గారు రచించిన ఈ గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భం మనందరికీ గర్వకారణం. ఈ గీతం మన స్వాతంత్ర్య సమరయోధులకు ప్రేరణ గా నిలిచినట్లే, నేటి తరం యువతకు దేశప్రేమ కర్తవ్యనిష్ట ఐక్యత అనే విలువలను స్ఫూర్తిగా అందిస్తుంది. ఈ మహోత్సవ సందర్భంగా మన దేశపు తల్లి భూమికి మనమందరం వందనం చేయాలి. "వందేమాతరం" అని ఆలపించడం కేవలం ఒక గీతం పాడడం కాదు, అది మన తల్లి దేశానికి ఇచ్చే గౌరవ ప్రధమైన ప్రమాణం అని తెలియజేశారు.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి (ఎ.ఆర్) శ్రీ రామ చందర్ రావ్ ,ఆఫీస్ సూపరింటెండెంటులు శ్రీ శంకర్, శ్రీ బషీర్, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీ శ్రీనివాస్, శ్రీ తిరుపతి, సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది,డి.పి.ఓ సిబ్బంది, హెడ్క్వార్టర్స్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ సిబ్బంది తదితరులు హాజరుకావడం జరిగింది.



# 150 చెట్ల ఆకులతో వందేమాతరం లిఖించి సామూహిక గీతాలాపన

నిజామాబాద్ రూరల్: నవంబర్ 7 (ప్రజా జ్యోతి) : మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని , కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాద్ రూరల్ మోపాల్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నారులు అందరూ కలిసి వందే మా తరం 150 సంవత్సరాల సందర్భంగా 150 చెట్ల ఆకులతో వందేమాతరం లిఖించి దేశ భక్తిని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నవీన్ రెడ్డి, ముత్తేన్న,ప్రవీణ్,సాయిలు,గంగాధర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ పోలీసుల ఆధ్వర్యంలో
# విద్యార్థినిలకు మోసాలపై అవగాహన




నిజామాబాదు రూరల్: నవంబర్, 7 (ప్రజాజ్యోతి) : నిజామాబాద్ రూరల్ మోపాల్ గ్రామ పరిధిలో గల కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థినిలకు శుక్రవారం మోపాల్ పోలీసుల ఆధ్వర్యంలో షీటీమ్స్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లల భద్రత. అత్యవసర పరిస్థితుల్లో తమని తాము ఏ విధంగా రక్షించుకోవాలి. సోషల్ మీడియా సైబర్ నేరాల లో ఆడవాళ్లు చిన్నపిల్లలు ఏ విధంగా బలవుతున్నారనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినిల సమస్యలుతెలుసుకోవడానికి ఒక బాక్స్ ను ఏర్పాటు చేసి ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే చిట్టి పై రాసి బాక్సులో వేసినట్లయితే వారి సమస్యలను గోప్యంగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపాల్ ఎస్సై సుస్మిత, ఆర్ఎస్ఐ స్రవంతి, పాఠశాల ప్రిన్సిపల్ సుప్రజ, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కమ్మర్ పల్లి రైతు వేదిక లో వందేమాతరం



కమ్మర్ పల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున రైతు వేదిక ప్రాంగణం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం కార్యక్రమం నిర్వహిచ్చినట్లు ఏఓ రమ్య శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఈఓ కావ్య, పద్మ. సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాకు దూరంగా ఉండాలని అవగాహన

* **చదువుకునే దశలో విద్యార్థుల భవిష్యత్తుకు కారకులు కావొద్దు**
* **బాల్యవివాలకు సహకరించిన వారి పైన కఠిన చర్యలు తప్పవు**
* **ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో అనంతరావు**




ఇందల్వాయి, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 7 : ఇందల్వాయి మండల కేంద్రంలోని ఐసిడిఎంఎస్ ఆధ్వర్యంలో బాలికల బాల్య వివాహన పట్ల నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అనంతరావు,వైద్యాధికారి శంకర్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ లు హాజరయ్యారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు మాట్లాడుతూ బాలికల పట్ల చిన్నచూపు చూడద్దని వారి భవిష్యత్తును భావితారాలకు చూపేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు.బాల్యంలోనే వివాహాలు చేసి వాళ్ళ భవిష్యత్తును నేల పాలు చేయద్దని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలలో మహిళల, ఆడపిల్లల అభివృద్దే లక్ష్యంగా భవిష్యత్తును ఉన్నత శిఖరాలకు చేరిన ఘనత ఉందన్నారు.పిల్లల భవిష్యత్తు కోరకు పిల్లల తల్లిదండ్రులు గమనించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా చదివించి మంచి మార్గంలో నడిపించాలని కోరారు.బాల్యవివాహాలకు పాల్పడినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు సబ్ ఇన్స్పెక్టర్. సందీప్ సూపర్వైజర్ శంకర్,ఐసిడిసిఎంఎస్ అధికారులుతదితరులు పాల్గొన్నారు.



## కమ్మర్ పల్లి పశు వైద్య శాలలో
# వందేమాతరం

కమ్మర్ పల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున పశు వైద్యశాల ప్రాంగణం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరంగీతం కార్యక్రమం నిర్వహిచ్చినట్లు డ్రాక్టర్ రాజశేఖర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర స్వరన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాలవత్ పూర్ణకు పితృవియోగం



నిజామాబాద్ రూరల్ నవంబర్, 7 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన మాలవత్ పూర్ణ తండ్రి శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. క్రీడలలో రాణించి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాల పూర్ణకు పలువురు నాయకులు సానుభూతి తెలిపారు. పూర్ణను ఉన్నంత శిఖరానికి ఎక్కడానికి సహాయ సహకారాలు అందించిన తండ్రి మరణంతో ఆమె కన్నీరు మున్నీరయ్యారు. శుక్రవారం తన స్వగామమైన పాకాలలో అంత క్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు అని సిరికొండ మండల బంజారా సేవ సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ తెలిపారు.



## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయం

* **మాజీ ఎంపీ ఇమ్మడి గోపి**

ఇందల్వాయి, (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 7 : హైదరాబాదులో జరుగుతున్న ఉప ఎన్నికలలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు భాగంగా హైదరాబాద్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారానికి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పట్ల ప్రజలకు జనాధారణ ఉందని మీడియాకు మాట్లాడుతూ తెలిపారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలకు ప్రజలు ఆకర్షితులై స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. దీంతో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మండల నాయకులు జిల్లా వాసులు పాల్గొన్నారు

# మండల సమాఖ్య పదాధికారుల శిక్షణ విజయవంతం

గాంధారి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) : మండల సమాఖ్య పదాధికారుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల సమాఖ్య కార్యదర్శి అంబలక్ష్మి మరియు కోశాధికారి కవిత ఆధ్వర్యంలో ఈ శిక్షణ శుక్రవారం ముగిసింది.మొదటి రోజు సీనియర్ సిఆర్పిలు శోభ రాణి, నాగశ్రీ మార్గదర్శకత్వంలో మండల సమాఖ్య ఈసీ సమావేశం నిర్వహణ విధానం, దాని ప్రాముఖ్యతపై సభ్యులకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. రెండవ రోజు శిక్షణలో పదాధికారులు పాటించవలసిన నియమాలు, చేయవలసిన మరియు చేయకూడని బాధ్యతలపై సవివరంగా వివరించారు.శిక్షణలో భాగంగా సభ్యులందరితో జెండర్ ప్రతిజ్ఞ చేయించగా, వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గీతం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఏపీఎం ప్రసన్న కుమార్, సీసీలు గొర్రె రాములు, రాజయ్య, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## సిరికొండ జామ మజీద్ అధ్యక్షుడిగా
# గౌస్ బాష ఏకగ్రీవ ఎన్నిక



నిజామాబాద్ రూరల్ : నవంబర్, 7 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ రూరల్ సిరికొండ జామా మజీద్ కమిటీ మెంబర్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు గౌస్ బాషా, ఉపాధ్యక్షుడు మున్నీర్, మెంబర్స్: హమీద్ బిన్ అమీర్, ముషీర్, సలావుద్దీన్, సలీం, రియాజ్, ఆసిఫ్, అబ్దుల్ ఖయోద్దీన్, అబ్దుల్ మతిన్ లను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగిందని కమిటీ మెంబర్ ముషీర్ తెలిపారు. ముస్లిం సహోదరులకు అన్నివేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందిస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గౌస్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

రెంజల్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): రెంజల్ మండల కేంద్రంలోని నీల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోయబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోని సోయబిన్ ను విక్రయించి మద్దతు ధరను పొందాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో గోపిక్రిష్ణ, కాంగ్రేస్ పార్టీ మండల నాయకులు బాబు, రాజు, సొసైటి మాజీ చైర్మన్ ఇమ్రాన్,రాందాస్, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## గాంధారిలో విత్తన నిల్వలు, వరి కొనుగోలు కేంద్రాల తనిఖీలు



గాంధారి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి): గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం విత్తన నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు. రాబీ సీజన్ విత్తన నిల్వలను ధృవీకరించి, వాటి నాణ్యతను పరిశీలించారు.తదనంతరం ఆయన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. పోతంగల్ కుర్ధూ, గండివేట్, సర్వాపూర్ గ్రామాల్లో ఏఈఓలు, రైతులు కలిసి ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారం కొనుగోలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ కొనసాగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాజలింగం సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకాలు, తేమ శాతం, గింజల నాణ్యత వంటి అంశాలను కూడా సవివరంగా తనిఖీ చేసినట్లు తెలిపారు.



## వందేమాతరం గీతాన్ని ఆలపించినా విద్యార్థులు

ఇందల్వాయి, నవంబర్ 07,(ప్రజా జ్యోతి న్యూస్): మండల కేంద్రంలోని ఇందల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఉదయం 10 గంటలకు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, యువకులు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓపై సిబ్బంది పిర్యాదు



నాగిరెడ్డిపేట్, నవంబర్07 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ ఎంపీడీఓ లలితా కుమారి తమవిధుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తుందని ఆరోపిస్తూ శుక్రవారం కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో సిబ్బంది పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పట్ల అపనమ్మకంగా వ్యవహరిస్తూ,తమను పలుమార్లు అవమానానికి గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు.గోపాల్ పెట్ పంచాయతీ కార్యదర్శి రాజు శుక్రవారం సెలవు ఇవ్వాలని ఎంపీవో ప్రభాకర్ చారీకి దరఖాస్తు చేసుకోగా ఎంపీఓ అనుమతిని ఇచ్చి ఆ దరఖాస్తు పత్రాన్ని ఎంపీడీఓ కార్యాలయానికి పంపించారు.సిబ్బంది ఆ దరఖాస్తు పత్రాన్ని తీసుకోని ఎంపీడీఓకు సమర్పించడంతో నా అనుమతి లేకుండా ఈ దరఖాస్తు ఎలా తీసుకున్నారని,ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యాలయం నుండి బయటకు వెళ్లాలని సిబ్బంది ఆదేశించడంతో జిల్లా పరిషత్ కార్యాలయానికి సిబ్బంది మూకుమ్మడిగా వెళ్లి జడ్పీ సూపెరిండెంట్ యుగేందర్ కు ఎంపీడీఓపై పిర్యాదు చేసారు. అలాగే జిల్లా కార్యాలయ అధికారులకు సమాచారం తమకు అడగకుండా ఎలాంటి సమాచారం ఇవ్వద్దని ఆమె ఆదేశించినట్లు సిబ్బంది ఫిర్యాదులో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్, టైపిస్టు విఠల్,అటెండర్లు వెంకటేశ్వర్లు,సత్యమ్మ ఉన్నారు.

*** ఇట్టి విషయంపై ఎంపీడీఓ లలితా కుమారి వివరణ కోరగా**

కార్యాలయ సిబ్బంది సమయపాలన గాని, క్రమశిక్షణ గాని, విధి విధానాలు గాని,తమ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని. ఎంపీడీఓ అనుమతి లేకుండా సిబ్బంది స్వంత నిర్ణయాలతో కార్యాలయంలో పనులు జరుగుతున్నాయని,తమ లాగిన్ కూడా అడగకుండానే వాడుతున్నారని సరిగా పని చేయమంటే వినడం లేదని ఆమె పేర్కొన్నారు.గోపాల్ పెట్ లో ఇందిరమ్మ ఇండ్ల స్పెషల్ డ్రైవ్ ఉండగా తమ అనుమతి లేకుండానే పంచాయతీ కార్యదర్శి రాజు సెలవు కావాలని కోరడం జరిగిందని, తమకు తెలుపకుండానే ఎంపీవో సెలవును మంజూరు చేస్తూ ఇంఛార్జిగా నాగిరెడ్డిపేట్ పంచాయతీ కార్యదర్శికి నియమించారు తమకు ఒక మాట అయినా చెప్పకుండా సెలవు ఎలా మంజూరు చేస్తారని ఎంపీడీవో ఆగ్రహానికి గురయ్యారు.

## వందేమాతర గేయానికి 150 సంవత్సరాలు



బాన్సువాడ ఆర్ సి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి): జాతీయ గేయం "వందేమాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బీర్కూర్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు "వందేమాతరం సామూహిక గీతాలపన" కార్యక్రమాన్ని విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు.

# కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య గొంతు కోసిన భర్త

నాగిరెడ్డిపేట్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో కత్తితో భార్య గొంతు కోసిన సంఘటన నాగిరెడ్డిపేట మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చినూర్ గ్రామానికి చెందిన తలారి రామవ్వ నారాయణ భార్యాభర్తలు. వీరు కుటుంబ కలహాలతో గత సంవత్సరంగా విడివిడిగా జీవిస్తున్నారు.కాగా రామవ్వ మంగళసూత్రం భర్త నారాయణ అమ్ముకున్నాడని,ఆరు నెల క్రితం పోలీస్ స్టేషన్ కు సంప్రదించగా పోలీసులు సమస్యను పరిష్కరిస్తామని తెలపడంతో సద్దుమణిగింది.తిరిగి శుక్రవారం రామవ్వ తన తల్లి లచ్చవ్వతో కలిసి పోలీస్ స్టేషన్ కు వచ్చి తన మంగళసూత్రంతోపాటు



అరవై వేల రూపాయలు తీసుకున్నాడని తనకు ఇప్పించగలరని పోలీసులను కోరడంతో,పోలీసులు భర్త నారాయణతో మాట్లాడి రామవ్వ మంగళసూత్రంతో పాటు డబ్బులు ఇప్పిస్తామని చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఇరువురు కలిసి మండల కేంద్రంలో ఉన్న కల్లు దుకాణానికి వెళ్లి కల్లు సేవించి తిరిగి వస్తూ పోలీస్ స్టేషన్ కు ఎందుకు వెళ్లావని ,భార్యను నారాయణ అడిగి కోపంతో భార్య రామవ్వ పై చినూర్ రోడ్డు వద్ద కత్తితో దాడి చేసి గొంతును కోశాడు.వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కత్తి దాడిలో తీవ్రంగా గాయపడ్డ రామవ్వను చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.దాడి చేసిన నిందితున్ని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాధితురాలు తలారి రామవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

గాంధారి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామంలో మండల పశువైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం 354 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పశువులు రోజువారీగా బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఓఎస్ మట్ట రెడ్డి, గాంధారి గోపాలమిత్రులు రాములు, శివాజీ, ప్రసాద్, రమేష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# 40 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

* **ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**

రామారెడ్డి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలం లోని ఎస్.సి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ ల కు సంబంధించిన రూ.40 లక్షల విలువగల అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామారెడ్డి మండల కేంద్రాన్ని అన్ని విధాలుగా సుందరంగా తీర్చిదిద్దడం నా బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల చొరవతో, ఎస్సీ కాలనీలో సిఆర్ఆర్ నిధుల ద్వారా నిదులు మంజూరు చేశారు.



ఈ సందర్భం గా కాలనీ వాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడం కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్, లాగల ప్రసాద్, నామాల శ్రీను, ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, బండి ప్రవీణ్, బిపెట నర్సింలు,గుండ్ల నర్సింలు,అరవింద్ గౌడ్, ఆయా గ్రామాల అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దు

**– ఎమ్మెల్యే మదన్ మోహన్**

గాంధారి, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) : గాంధారి మండల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ శుక్రవారం మేడిపల్లి గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రైతులు ఎవ్వరు అధైర్యపడొద్దు, ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది" అని రైతాంగానికి భరోసా ఇచ్చారు.అలాగే రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వ్యక్తిగతంగా కలిసి, ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతానని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రైతులు కష్టపడి పండించిన పంటకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.

# బీబీపేటలో వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలు

బీబీపెట మండల్, ప్రజా జ్యోతి నవంబర్ 7 : బిబిపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో చౌరస్తా వద్ద ఎస్సై ప్రభాకర్ మరియు మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం 150 వ వార్షికోత్సవ సందర్భంగా సామూహికంగా ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ప్రభాకర్ మాట్లాడుతూ తల్లి నీకు వందనం అంటూ భరతమాతకు వందనాలు తెలుపుతూ బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం నేటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది..



స్వాతంత్ర్య సమరంలో ప్రతి భారతీయుడి మనసులో స్ఫూర్తి నింపింది. అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై ప్రభాకర్ పోలీస్ సిబ్బంది మరియు మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ పంచాయతీ కార్యదర్శి రమేష్‌కుమార్ పుర ప్రముఖులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

*** 17,540 నగదు,7సెల్‌ఫోన్లు స్వాధీనం**

నాగిరెడ్డిపేట్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): పేకాట స్థావరంపై పోలీసులు శుక్రవారం తెల్లవారు జామున దాడిచేసి పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయుళ్లపై పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జలాల్ పూర్ గ్రామలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం మేరకు దాడి చేసి నలుగురిని అదుపులో తీసుకోని వారి వద్ద నుండి 13,380 రూపాయల నగదు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని,అలాగే కన్నారెడ్డి గ్రామంలోని కల్లు కాంపౌండ్ లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసి నలుగురిని అదుపులో



తీసుకోని 4,160 రూపాయల నగదు,3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# నాగిరెడ్డిపేట్ లో వందేమాతరం గీతాలాపన

నాగిరెడ్డిపేట్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ,గ్రామపంచాయతీలోను,పాఠశాలల్లోను శుక్రవారం అధికారులు వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించి వందేమాతరం గీతాపాలన చేశారు.వందేమాతరం గీతం రచించి నవంబర్ 7 నాటికీ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట తహాశీల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో లలితా కుమారి,ఇతర అధికారులు,విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్నిఆలపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రావు,ఎంపీడీవో లలితా కుమారి,డిప్యూటీ తహాశీల్దార్ రాజేశ్వర్,అధికారులు,విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

# స్పెషల్ పాలన ఇంకెన్నాళ్లు..?

- కుంటుపడుతున్న గ్రామ పాలన..?
- స్పెషల్ అధికారుల సమన్వయ లోపమా..?
- బాధ్యత వాయించని సెక్రెటరీ లా..?
- పారిశుద్ధ లోపం ప్రజల ప్రాణాలకు శాపం..?



రామారెడ్డి నవంబర్ 07 (ప్రజా జ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ పాలన ముగిసి చాలా రోజులు అవుతుంది. సర్పంచ్ ల పాలన ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం వారి స్థానాలలో స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రస్తుతం స్పెషల్ అధికారులు సెక్రటరీలు యధావిధిగా పని చేయాల్సిన అవసరం బాధ్యతతో కూడుకున్న వ్యవస్థ, ఇలాంటి వ్యవస్థను సమన్వయ లోపం వలన కొన్ని గ్రామాలలో చాలా రకాల అత్యవసర పనులు, అదేవిధంగా పారిశుద్ధ్యం, మంచినీరు, ప్రస్తుతరణంలో ఇలాంటి పై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పల్లెల్లో పంచాయతీలు సరిగా పనిచేయక స్పెషల్ పాలన అధికారులు, సెక్రటరీలు సమన్వయంతో కలిసి పని చేస్తే అభివృద్ధి యదా విధంగా కొనసాగుతోంది. కానీ అసలే గ్రామపంచాయతీలకు స్పెషల్ అధికారులను నియమించడం వలన కొంత సమస్య ఏర్పడుతూ గ్రామాలలో కొంత మేర అత్యవసర, నిత్యవసర, పారిశుద్ధ్యం కుంటుపడుతుంది. ముఖ్యంగా వర్షాకాలం సీజన్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని సుమారు 70% గ్రామ పంచాయతీలలో ఇదే తతంగం.? గ్రామాలలో సక్రమంగా నిర్వహించలేక పోవడం వల్ల సీజనల్ వ్యాధులు సోకి ప్రజలు నానా అవస్థలు పడుతున్నరు. పారిశుద్ధ పనులు నిర్వహించవలసిన స్పెషల్ ఆఫీసర్లు గ్రామ కార్యదర్శులు చేతులు ఎత్తేయడం తో ప్రజలు దోమల బారిన పడి విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. పలు గ్రామాలలో విషజ్వరాల బారిన పడుతూ చాలా మంది ప్రజలు హాస్పిటల్ ల పాలవుతున్నారు. పనులు చేపించవలసిన పంచాయతీ కార్యదర్శిలు చాలవరకు గ్రామ పంచాయతీలలో నిధులు లేవని చేతులెత్తేస్తున్నారు. చాలా గ్రామాలలో చెత్తను పారవేసె ట్రాక్టర్లు కూడా గ్రామాలలో తిరగడం లేదు. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేవని వారు పనికి రావడం లేదు. అని కొందరు కార్మికులు బాధతో నక్కిపోతున్నారు. ఇటీవల ప్రభుత్వం నిధులు ఇస్తున్నట్టు పత్రికా ప్రకటన చేసిన అమలు కావడం లేదు.? ఆ నిధులు అవి ఎటు చాలడం లేదు, దీనితో మార్మ్యాల గ్రామంలోని ప్రజలు విషజ్వరాల తో వేలాది రూపాయలు దవఖానాలలో ఖర్చు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామాలలో వైద్య సదుపాయం కల్పించి,వైద్యం అందించే క్యాంపులు ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కాపాడాలని, గ్రామాన్ని అభివృద్ధి దృశ్య ముందుకు తీసుకువెళ్లాలని సమన్వయంతో పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, మేధావి వర్గం యువత భావిస్తుంది.

# ఎల్లారెడ్డిలో 150 ఏళ్ల వందేమాతరం వేడుకలు

ఎల్లారెడ్డి, నవంబర్ 7 (ప్రజా జ్యోతి) : స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తి అవ్వడంతో శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పార్థసింహారెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి సామూహిక వందేమాతరం ఆలపించారు. సామూహిక వందేమాతరం ఆలపించాలని సీఎస్ కె.రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, అనుబంధ, గుర్తింపు సంస్థలన్నింటిలోనూ సామూహికంగా







వందేమాతరాన్ని ఆలపించారు. ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాలలో ఎల్లారెడ్డి మోడల్ డిగ్రీ కళాశాల, మోడల్ పాఠశాలలో వందేమాతరం 150 ఏళ్ల వేడుకలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు సామూహిక వందేమాతర గేయం ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, గాంధీ ఉపాధ్యాయనీలు ఉపాధ్యాయులు జహంగీర్, ప్రియదర్శిని, రాజశేఖర్, బలవంతరావు, విద్యారమణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ల మత్తు పై కొరడా: ఎస్పీ రాజేష్ చంద్ర

* చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
* మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు







బిక్కనూరు, నవంబర్ 6 (ప్రజా జ్యోతి) : ఇటీవల రాష్ట్రంలో సంభవించిన ప్రైవేటు ట్రావెల బస్సు ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి ఎస్పి రాజేష్ చంద్ర ఆదేశాలతో... బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద భిక్కనూరు సిఐ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో 8 బృందాలు చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో 1139 వాహనాలను తనిఖీ చేయగా 27 మంది డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా శబరి కూరాణ ట్రావెల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడుపుతుండడంతో, బస్సు సీజ్ చేసి 45 మంది ప్రయాణికులను సురక్షితంగా తరలించారు అని తెలిపారు. ప్రజా భద్రత కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు చేపట్టినప్పటికీ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రయాణికుల ప్రాణాలను హరిస్తున్న డ్రైవర్ల పైన కొరడా జులిపిస్తామని, చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కఠిన శిక్షలు తప్పవు అని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.


## విజయ్.. గాల్లో మేడలు కడుతున్నారు - వైగో





టీవీకే అధినేత విజయ్‌పై ఎండీఎంకే చీఫ్ వైగో తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ టీవీకేడీఎంకే మధ్యే ఉండనుందని టీవీకే నేత చెప్పడంపై ఘాటుగా స్పందించారు. ఆయనకు రాజకీయాల్లో కనీసం ఓనమాలు కూడా తెలియవని, గాల్లో మేడలు కట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తమిళనాడు సీఎం స్టాలిన్‌పై విజయ్ విమర్శలు గుప్పించడంపై వైగో తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ''ఆయన (విజయ్) ఇప్పటికే ముఖ్యమంత్రి అయినట్లుగా మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో ఓనమాలు కూడా తెలుసుకోకుండా.. పేపరు పడవపై సముద్రాన్ని దాటేందుకు ప్రయత్నిస్తున్నారు. గాల్లో మేడలు కట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన కలలన్నీ ఎండమావిలా మారతాయని ఇదివరకే చెప్పా'' అని విజయ్ పేరు ప్రస్తావించకుండానే వైగో పరోక్ష విమర్శలు చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో బాధితులను విజయ్ మహాబలిపురంలోని ఓ రిసార్టుకు ఆహ్వానించడంపై వైగో మండిపడ్డారు. బాధిత కుటుంబాలను వారి నివాసాల్లోనే పరామర్శించకుండా రిసార్టుకు పిలిపించుకోవడం సిగ్గుచేటని అన్నారు. తమిళనాడు చరిత్రలో ఇటువంటి పరిణామం చూడలేదని, ఇదో కుట్ర అని ఆరోపించారు. గతంలో తూత్తుకుడిలో నిరసనల సందర్భంగా పోలీసుల కాల్పుల్లో 13 మంది చనిపోతే.. బాధిత కుటుంబాల ఇళ్లకు వెళ్లి తాను పరామర్శించానని గుర్తుచేశారు. ఇదిలాఉంటే, డీఎంకే ప్రభుత్వంలో వైగో నేతృత్వంలోని ఎండీఎంకే భాగస్వామ్యపక్షంగా ఉన్న సంగతి తెలిసిందే.

# బంగారు, వెండి బల్లుల తాపడాలు మారలేదు: కంచి ఆలయం



చెన్నై: తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో బల్లుల విగ్రహాలకు ఉన్న తాపడాలను మార్చినట్లు ఫిర్యాదు అందడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఆలయ మేనేజ్‌మెంట్ స్పందిస్తూ ఆరోపణలను తోసిపుచ్చింది. ఆ విగ్రహాల్లో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేసింది. ''ఆలయంలోని బంగారు, వెండి బల్లుల విగ్రహాలు సీలింగ్‌కు అలాగే ఉన్నాయి. వాటిని తొలగించడం గానీ.. తాపడాలను మార్చడం గానీ చేయలేదు. దీనిపై ఆలయాల ఉద్యమకారుడు తప్పుడు, నిరాధార ఆరోపణలు చేశారు. ఆయనపై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం'' అని ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి శుక్రవారం వెల్లడించారు. కాంచీపురంలోని వరదరాజ పెరుమాళ్ ఆలయంలో ప్రస్తుతం పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆలయంలోని పురాతన బంగారు, వెండి బల్లుల తాపడాలను మార్చేసి వాటి స్థానంలో కొత్త తాపడాలను ఏర్పాటుచేశారని శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ ఫిర్యాదు చేశారు. దీంతో విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు. ఈనేపథ్యంలో బుధవారం ఆలయ ఈవో రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటల పాటు విచారించారు. ఆలయంలోని ఇతర సిబ్బందిని కూడా ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. అవసరమైనప్పుడు విచారణకు రావాలని ఆలయ ఈవో, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిసింది. 108 దివ్య క్షేత్రాల్లో ఒకటైన కాంచీపురంలోని ఈ ప్రసిద్ధ వరదరాజస్వామి ఆలయంలో బంగారు, వెండి బల్లులు విశిష్టమైనవి. నిత్యం ఈ ఆలయాన్ని దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడి బంగారు, వెండి బల్లులను తాకితే దోషనివారణ జరుగుతుందని నమ్మకం.